A అడల్ట్స్ ఓన్లీ కథ!

# వాత్స్యాయనమః

## ఈమని కోటేశ్వరరావు



మహాభారత్ టూరిజం సంస్థ వారు మరీమరీ కోరగా ఒప్పుకున్నాడు ఈ ట్రిప్. ప్రాచీన భారతదేశ సంస్కృతి గురించి, ప్రాచీన భారత కళల గురించి రీసెర్చ్ కోసం వచ్చారట లీసా. ఆమె వెంట జేమ్స్- అమెరికా నుంచి. టూర్ మొదలయిన వారం రోజులకే జేమ్స్ వెనుదిరిగాడు- "నీ టూర్ పూర్తి చేసుకుని ఢిల్లీ వచ్చేయ్. ఈలోపు నేను సింగపూర్ టూర్ పూర్తి చేసుకుని ఢిల్లీలో కలుస్తాను. టూర్ వివరాలన్నీ వివరంగా నోట్ చేయటం మాత్రం మరువకు" అంటూ లీసాకు గుడ్‌బై చెప్పేశాడు.

ఇరవై ఏళ్లు గువ్వయినా, అరవై ఏళ్లు అవ్వయినా ఒక్కటే రామకృష్ణకు. ఒక్క ఫిర్యాదు కూడా ఎదుర్కోనకుండా యాత్ర పూర్తి చేయడం రామకృష్ణ ప్రత్యేకత. సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేరవుతున్న రామకృష్ణకు గైడ్‌గా పనిచెయ్యటం ప్రవృత్తి మాత్రమే.

నిజానికి లీసా నుంచి రామకృష్ణకు ఏ ఇబ్బందీ ఎదురుకాలేదు. మిసమిసలాడే వయసులో ఉన్నా లీసా ప్రవర్తనలో ఎలాంటి పొరపొచ్చాలూ లేవు.

కాశ్మీరు నుంచి కన్యాకు...గారి వరకూ భారత దేశంలోని (...)ముఖ్యత గల ప్రదేశాలనన్నింటినీ చు...ంచాడు. వాటి ప్రాశస్త్యాన్నీ వివరించాడు. ...సంవత్సరాల క్రితం వెల్లివిరిసిన నాగరికత ...ంచి వెర్రిత లలు వేస్తున్న నేటి నాగరికత ...రకూ పూసగుచ్చి నట్టు ఆమె కళ్లముందుంచా...

రాత్రి వెన్నెల్లో తాజ్‌మ...ల్ ముందు ఉత్సాహంతో ఉ...రకలేసిన లీసా ఉద యాన్నే లేచి- "ఇంత కంట...గొప్పవి, గుర్తుంచుకోదగ్గవి ...ం లేవా?" అని

"తరతరాలు ఎన్నెత్తగని... ప్రపంచ దేశాలన్నింటికీ మార్గదర్శకం కాగల మహత్తర చారిత్రక అంశాలు ఇంకేం లేవా మీ దేశంలో?" అంది లీసా, అమెరికన్ యాసలో.

ఒక్క క్షణం కళ్లు మూసుకున్నాడు రామకృష్ణ. టూర్ మొదలయిన దగ్గర నుంచి లీసా వేసే ప్రశ్నలు అతన్ని ఆహావానికి గురిచేస్తునే ఉన్నాయి.

అడిగింది.

గైడ్‌గా తన కెరీర్‌లో ఇటువంటి టూరిస్టు తారసపడలేదు రామకృష్ణకు.

"ఈ దేశం గురించి నేను ఎన్నో పుస్తకాలు చదివాను. అద్భుతమనిపించింది. చూద్దామనిపించింది. వచ్చాను. చూశాను. 'ఇంతేనా?' అనిపించింది. లోపం ఎక్కడుంది?" అంది రామకృష్ణ సహనాన్ని పరీక్షిస్తున్నట్టుగా.

"లోపం నీ దృష్టిలోనే ఉంది" అనాలనిపించింది రామకృష్ణకు. సభ్యత కాదనిపించి మౌనం దాల్చాడు.

"ఆలోచిస్తూ ఉండండి. నేను స్నానం చేసి వస్తాను" అంటూ బాత్రూంలోకెళ్లింది.

ఒక గైడ్‌గా తను ఫెయిల్ అయ్యానేమో అనే బాధ రామకృష్ణను మెలిపెడుతోంది.

పాశ్చాత్య నాగరికత ప్రసాదించిన విచ్చలవిడి స్వేచ్ఛ లేదు.

విజ్ఞాన పిపాసలా నిపించింది. విద్యను అర్థించడానికి వచ్చిన విద్యార్థినిలా అనిపించింది.

ప్రతి ప్రదేశాన్నీ వీడియోతో బంధించింది. నోట్సు రాసుకుంది. ప్రణాళికా బద్ధంగా యూపా సించినందున, వాతావరణం అనుకూలించినందున యాత్ర సజావుగా పూర్తయింది.

యాత్ర విజయవంతం అయినందువల్ల తృప్తి ఏమాత్రం లీసా ముఖంపైగానీ మాటల్లోగానీ కన్పించకపోవడమే రామకృష్ణను అసంతృప్తికి గురిచేస్తోంది.

ఫోన్ మ్రోగింది.

రిసీవర్ అందుకున్నాడు రామకృష్ణ.

జేమ్స్ నుంచి.

జరిగిన టూర్ గురించి క్లుప్తంగా తెలుసుకుని లీసాకు ఫోన్ ఇమ్మన్నాడు.

లీసా ఇంకా బాత్రూంలోనే ఉంది. అదే చెప్పాడు.

"'ఇక్కడ టికెట్స్ కన్ఫర్మ్ కాక మేము హైరానా పడుతుంటే అక్కడ బాత్రూంలో సంగీతం వింటోందా దయచేసి పిలవండి. అర్జెంట్‌గా మాట్లాడాలి'" అర్థింపుగా అన్నాడు జేమ్స్.

బాత్రూం తలుపు తట్టి విషయం చెప్పాడు రామకృష్ణ.

ఒక్క ఉదుటున బాత్రూంలో నుంచి బయటకొచ్చింది లీసా.

ఆమెని చూసి స్థాణువైపోయాడు రామకృష్ణ.

ముద్దుగా తడిసిన గులాబీ రంగు బ్రా, అండర్‌వేర్ ఆచ్ఛాదన కాలేకపోయాయి లీసాకు. శ్వేతవర్ణం శరీరమ్మీద ఇంకా నీటి తుంపరలు మెర్క్యూరీ దీపపు వెలుగుతో మిలమిల మెరుస్తున్నాయి. తడిసిన కురులు నీటి ధారల్ని తలపిస్తున్నాయి. తూకం వేసినట్టు ఎక్కడికక్కడ ఒదిగిన అందాలు.

"హాయ్ జేమ్స్" అంది లీసా రిసీవర్ అందుకుంటూ.

రామకృష్ణకు చాలా ఇబ్బందనిపించింది. టీపాయ్ మీదున్న పుస్తకం తీసి చదివే ప్రయత్నం చేసినా కళ్ళు అక్షరాల వెంట పడవట్లేదు.

చాలాసేపు మాట్లాడుతూనే ఉంది.

కాలింగ్ బెల్ మ్రోగింది.

"ఓకే మిమ్మల్ని కలిసి వివరంగా మాట్లాడతాను. రేపు మార్నింగ్ ఫ్లయిట్‌కి బయలుదేరుతా. ఉంటాను. గుడ్ నైట్" అని ఫోన్ పెట్టేసింది.

నైటీ వేసుకుని "కమిన్" అంది.

బోయ్ ఆర్డరు తెచ్చాడు.

"సర్వ్ చేయమంటారా మేడమ్" అన్నాడు బోయ్.



"అక్కరలేదు. పిల్చినప్పుడురా" అంది.

బోయ్ వెళ్లిపోయాడు.

టీపాయ్‌ని మధ్యలో అమర్చి "ఏం తీసుకుంటారు?" అంది రెండు గ్లాసుల్ని టీపాయ్ మీద పెడుతూ.

"సారీ! నాకు అలవాటు లేదు" అన్నాడు రామకృష్ణ ఇబ్బందిగా.

"నాకూ లేదు.

## లక్కీ నేహా

వరుసగా బాలీవుడ్ రంగప్రవేశం చేస్తున్న అందరు మిస్ ఇండియాల్లాగానే ఢిల్లీ సుందరి నేహాదూపియా తన అదృష్టాన్ని పరీక్షించుకోడానికి బాలీవుడ్‌లో కాలుపెట్టింది. ఇప్పటికే కాశ్మీర్ సీరియల్లో నటించడానికి ఒప్పుకున్న నేహా, ఒక్కొక్క ఎపిసోడ్‌కి అక్షరాలా లక్ష రూపాయలు తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకుంది. అక్షయ్‌కుమార్‌తో కలిసి మల్టీస్టారర్ చిత్రంలో ఓ గ్లామరస్ రోల్‌లో కనువిందు చేయబోతోందీ భామ.

మర్యాద కోసమే. ఈరోజుతో టూర్ పూర్తయిన సందర్భంగానే ఈ చిన్న ఏర్పాటు" అంది గ్లాసుల్లోకి మద్యం వంపుతూ.

ఇద్దరూ చాలా స్వల్పంగానే తీసుకున్నారు. టూర్‌లో లీసా మదిలో మిగిలిపోయిన చారిత్రక సందేహాల్ని వివరిస్తూ చాలాసేపు గడిపేశారు. చారిత్రక మహాపురుషులైన గౌతమబుద్ధుడి నుంచి మహోన్నతుల చరిత్రలు క్లుప్తంగా చెప్పుకుపోతున్నాడు.

వాత్సాయనుడి ప్రస్తావన వచ్చేసరికి లీసా అన్న మాటలు రామకృష్ణను చివుక్కుమనిపించాయి.

"విశృంఖల శృంగారం మీ దేశంలో వేల సంవత్సరాల క్రితమే వెల్లివిరిసింది. సంప్రదాయపు పరదాల మాటున జరిగిన వికృత శృంగార కేళి గురించేగా వాత్సాయనుడు సూత్రీకరించింది" రామకృష్ణవైపు సూటిగా చూస్తూ అంది.

ఉబుకుతున్న కోపాన్ని పళ్ల మధ్య నొక్కేశాడు.

గట్టిగా సమాధానం చెప్పాలనుకున్నాడుగానీ చెప్పలేకపోయాడు.

అంత ఖచ్చితమైన దురభిప్రాయంతో ఆమె వుంటే తన సమాధానం సంతృప్తి పరచదని గ్రహించి ఏమీ మాట్లాడలేకపోయాడు.


తన మాటలు అతన్ని బాధించినట్టు గ్రహించింది లీసా. మాట మారుస్తూ- "ఒక్క పెగ్ తీసుకోండి" అంది.

"చాలు. ఇదే ఎక్కువ" అన్నాడు ముభావంగా.

"ప్లీజ్! ఒక్క పెగ్ తీసుకోండి" అంటూ బాటిల్ తీసుకుని రామకృష్ణ గ్లాసులో పొయ్య

## ఆర్తీ విజయం వెనుక..

**ఆర్తీ అగర్వాల్ విజయానికి కారణమేమిటని ప్రశ్నిస్తున్న సినీ జనాలే జవాబు కూడా చెప్పేస్తున్నారు. 'అల్లరి రాముడు' చిత్రంలో బోల్డంత రొమాంటిక్‌గా అందచందాల్ని ఆరబోసినందుకే ఆర్తీకి ఇన్నిన్ని అవకాశాలు వచ్చిపడుతున్నాయని చెవులు కొరుక్కుంటున్నారు! సినీ పండితుల మాట నిజమేగా మరి!**



బోయింది. రామకృష్ణ వద్ద ...ట్టుగా గ్లాసును ప్రక్కకు లాగాడు. లీసా చేయి జారి బాటిల్ మొత్తం రామకృష్ణ వడిలో ...డిపోయింది. బట్టలు తడిసిపోయాయి.

''ఆయామ్ ఎక్స్‌ట్రీమ్... సారీ!'' అంది నొచ్చుకుంటూ.

''పరవాలేదు'' అంటూ కర్చీఫ్‌తో తుడుచుకోబోయాడు.

''బాత్రూంకెళ్లి వాష్ చేసుకోండి. ఇదిగో టవల్'' అంది లీసా.

''నా రూంకెళ్లి స్నానం చేస్తానులే'' అన్నాడు రామకృష్ణ టవల్ అందుకోకుండా.

''ఇంత అగ్లీగా ఉంటే డిన్నర్ ఎంజాయ్ చెయ్యలేం'' అంది.

కాదనలేక బాత్రూంకెళ్లాడు.

అయిదు నిమిషాలు గడిచాయో లేదో బాత్రూం తలుపు కొట్టింది లీసా.

రామకృష్ణ తలుపు కొంచెం తెరచి ఏమిటని అడిగేంతలోనే తలుపు గట్టిగా నెట్టింది.

రామకృష్ణ షర్ట్ వరకే వి...) వాష్ చేసుకుంటున్నాడు.

''స్నానం చెయ్యొచ్చుగా'' అంది.

''ఎటూ రూంకి వెళ్తాం కదా. అప్పుడే చేస్తాను'' అంటుండగానే షవర్ తిప్పింది.

రామకృష్ణలో ఎగిసిన కోపం నీటి తుంపరలతో నేలను తాకింది. లీసా అల్లరికి ఆశ్చర్యంలో నుంచి తేరుకోలేకపోయాడు.

''మీ వాత్స్యాయనుడి శాస్త్రంలో షవర్ బాత్ లేదా?'' అంది నవ్వుతూ.

ఆమె నవ్వులో ఎగతాళి కనిపించింది.

ఒక్కసారి ఆమెకు సమాధానం చెప్పాలన్న కసి రగులుతోంది రామకృష్ణలో. అచేతనంగా ఆమెను షవర్ కిందకు లాగాడు.

ఆమె షాక్ నుంచి తేరుకునే లోపే ఆమె ముఖాన్ని తన అరచేతుల్లోకి తీసుకున్నాడు. గులాబీ రేకుల్లాంటి ఆమె పెదవులపై తన పెదవుల్ని అనించాడు.

అంతే!

క్షణాలు స్తంభించాయి. రెండు శరీరాల్లోని విద్యుత్ కేంద్రాలు ...ందించాయి. ఏక కాలంలో నాలుగు పెదవులూ రెండు శరీరాల్నీ కప్పే సారంగ మార్గాన్ని... స్వర్గ మార్గాన్నీ ఏర్పరిచాయి.

నాభి దగ్గర నుంచి నాడులు వేసే సవ్వడిలో ఇద్దరూ వివస్త్రులవటం కూడా గమనించలేని అచేతనావస్థ.

వాత్స్యాయన కామశాస్త్రంలోని ఒక్క చుంబన కళనే రుచి చూపించి వదలాలని భావించి, ఒక్క అడుగు ముందుకు వేసిన రామకృష్ణకు వెనకడుగు వేసే మార్గం ఏదీ?

బాత్రూం నుంచి బెడ్ మీదకు ఎప్పుడు ఎలా చేరారో తెలియదు.

కాలం ఎంత గడచిందీ తెలియదు.

వాత్స్యాయన కామసూత్రాల్లోని ఒక్కొక్క సూత్రాన్నీ విశ్లేషించుకుంటూ-

వివరించుకుంటూ...

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థినీ విద్యార్థుల్లా ఉన్నారు.

అలసిన నాడీ వ్యవస్థను అప్పటికప్పుడే ఉద్దీపన చేసుకుంటున్నారు. వేలు తిరిగిన వైణికుడు తంత్రిని బిగించినట్టు.

ఎవరు గెలిచారో...

ఎవరు ఓడారో...? తెలియదు కానీ-

చివరకు ఒకరి వడిలో ఒకరు ఒదిగిపోయారు.


★ ★ ★

రెండు వారాల తర్వాత ఓ ఉత్తరం అందుకున్నాడు రామకృష్ణ, కాలిఫోర్నియాలోని లీసా నుంచి.

డియర్ రామకృష్ణ!

శరీర భాషకు లిపిని కనిపెట్టిన మీ వాత్స్యాయనుడి మేధస్సు అత్యద్భుతం. రతిని పాశ్చాత్యులు యాంత్రికంగా భావిస్తే భారతీయ సంస్కృతి దానిని ఓ కళగా మలిచింది. కళాత్మకంగా మలిచింది.

ఈ కళకు మేం విస్తృత ప్రచారం ఇవ్వదలిచాం. మీ దేవాలయాలపై చెక్కిన రతికళా శిల్ప సంపద ప్రాచీన భారతీయ సంస్కృతి ఔన్నత్యానికి ప్రతీక. మనిషిని యంత్రం నుంచి వేరు చేయగలిగే రతి మంత్రాన్ని మానవాళికి కళాత్మకంగా అందించాలని ఈ ప్రాజెక్టును చేపట్టాం.




దీనిపై నేనూ జేమ్స్ త్వరలో ఓ వెబ్‌సైట్ కూడా ప్రారంభించబోతున్నాం. కళను ఒక తరం నుంచి మరో తరానికి అందించే కళాకారులం మాత్రమే మనం. మీ సహకారానికి కృతజ్ఞతలు. మీకు చెల్లించవలసిన ఫీజుకు డ్రాఫ్ట్ పంపుతున్నాను.

ఇట్లు

మీ సహకళాకారిణి

లీసా

☆